| | |
|---|---|
| **Date:** 28.7.2021 | **Publication:** Andhra Prabha |
| **Page no.:** 7 | **Edition:** Hyderabad |
| **Headline:** Gift Health Insurance to your parents | |

# పేరెంట్స్‌కు ఆరోగ్య బీమా గిఫ్ట్ !

- పేరెంట్స్ డే కానుకగా తల్లిదండ్రులకు హెల్త్ పాలసీ గిఫ్ట్
- సరికొత్త ఆలోచనలతో ముందుకు
- బీమాతో ప్రయోజనాలెన్నో..
- ఎంపికలో జాగ్రత్తలూ అవసరమే
- బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ టీఏ.రామలింగం



**న్యూఢిల్లీ :** ప్రతీ ఒక్కరికి తమ తల్లిదండ్రులే సూపర్ హీరోలని, వారి ఆరోగ్య విషయంలో ఎంతో శ్రద్ధ ఉంటుందని, అయితే పేరెంట్స్ డే సందర్భంగా వారికి ఓ ఆరోగ్య బీమా పాలసీని అందజేస్తే బాగుంటుందని బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ టీఏ రామలింగం సూచించారు. ఇది వారికి ఆరోగ్య భద్రతను కల్పిస్తుందని వివరించారు. వారి జీవిత కాలంలో వైద్య చికిత్స పరంగా చింతించాల్సిన అవసరం ఉండదని తెలిపారు. తల్లిదండ్రులకు అందజేసే పాలసీల విషయంలో తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తలను వివరించారు. బీమా చేస్తున్న మొత్తాన్ని ఎంచుకుంటున్నప్పుడు ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బీమా మొత్తం సరిపోయినా.. భవిష్యత్తులో కొంత ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుంది.

### ఎంత ఎక్కువుంటే.. అంత భరోసా

బీమా పాలసీ మొత్తం ఎక్కువగా ఉంటే.. వారికి ఎంతో అండగా ఉంటుంది. వారు జీవితకాలంలో సంపాధించిన డబ్బులు వైద్య ఖర్చుల కింద చెల్లించాల్సిన అవసరం ఉండదు. తల్లిదండ్రులు వృద్ధులు అవుతున్న వేళ ఆరోగ్య సమస్యలు తలెత్తుతుంటాయి. దీర్ఘకాలంగా ఉన్న వ్యాధులను దృష్టిలో పెట్టుకుని.. బీమా ఉండాలి. కొంత మంది రక్తపోటు, థైరాయిడ్, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతుంటారు. ఆరోగ్య బీమా పాలసీలకు ముందు నుంచే వ్యాధులకు సంబంధించిన వెయిటింగ్ పీరియడ్ ఉంటుంది. అది ఒకటి నుంచి నాలుగేళ్ల వరకు ఉండొచ్చు. ముందు నుంచి ఉన్న వ్యాధులపై అవగాహన పెంచుకుని ఓ ప్రణాళికను సిద్ధం చేసి అధ్యయనం చేయాలి.

### సబ్ లిమిట్స్

చాలా పాలసీల్లో కొన్ని రకాల చికిత్సలకు సబ్ లిమిట్ ఉంటుంది. ఉదాహరణకు బీమా చేసిన మొత్తం రూ.10,00,000 ఉందనుకోండి. ఏదో ఒక ఆపరేషన్‌కు సంబంధించిన ఖర్చు మొత్తం రూ.1,00,000 అవుతుంది. పాలసీలో ఆ ఆపరేషన్‌కు చెల్లించేమొత్తంలో రూ.50,000కే సబ్ లిమిట్ పెట్టి ఉండొచ్చు. బీమా తీసుకున్న వ్యక్తి ఆపరేషన్ చేయించుకుంటే.. కంపెనీ కేవలం రూ.50,000 మాత్రమే చెల్లిస్తుంది. మిగిలిన రూ.50,000 పాలసీదారుడే భరించాల్సి ఉంటుంది. అందుకే ఇలాంటి సబ్ లిమిట్స్ గురించి పూర్తిగా తెలుసుకోవాలి.

### కో-పే క్లాజ్

కో-పేమెంట్ అంటే.. బీమా చేసుకుంటున్న వ్యక్తి.. సదరు క్లెయిమ్‌లో చెల్లించాల్సిన భాగం అన్నమాట. ఉదాహరణకు.. పాలసీలో 25 శాతం కో-పే ఉన్నట్టయితే.. క్లెయిమ్ మొత్తం రూ.1,00,000 అయితే .. మీరు కేవలం రూ.25,000 భరించాల్సి ఉంటుంది. బీమా కంపెనీ వారు మిగిలిన రూ.75,000 చెల్లిస్తారు.

### ఆస్పత్రిలో అడ్మిట్‌కు ముందు.. తరువాత కవరేజ్

ఆస్పత్రిలో చేరే ముందు.. డాక్టర్లు రోగి పరిస్థితిని కచ్చితంగా బేరిజు వేసేందుకు అనేక పరీక్షలు చేయిస్తారు. అంటే రక్త పరీక్షలు, ఎంఆర్ఐ, సిటీ స్కాన్‌లు అన్నమాట. రోగి డిశ్చార్జి తరువాతి ఖర్చులను పోస్ట్ హస్పిటలైజేషన్ అంటారు. ఇందులో ఫాలోఅప్‌లు, కన్సల్టేషన్‌లు, మానిటర్ చేసేందుకు పరీక్షలు, మందులు ఉంటాయి. ఆస్పత్రిలో చేరిక నుంచి డిశ్చార్జి వరకు వర్తింపజేసే పాలసీని వైడ్ పాలసీ అంటారు. వయస్సు పెరుగుతున్నా కొద్దీ పోస్ట్ హస్పిటలైజేషన్ ఖర్చులు పెరుగుతాయి. కొన్ని సమయాల్లో వైడర్ కవర్ అవసరం అవుతుంది.

### పూర్తి సమాచారం తప్పనిసరి

పాలసీ తీసుకుంటున్న సమయంలో.. తల్లిదండ్రుల ఆరోగ్య సమస్యలను పూర్తిగా వివరించడం ఎంతో ముఖ్యం. దీంతో భవిష్యత్తులో ఎలాంటి బాధలు ఉండవు. తప్పుడు సమాచారాలు.. భవిష్యత్తులో క్లెయిమ్‌ల తిరస్కరణకు దారి తీయవచ్చు. బీమా తీసుకునే ముందు కంపెనీ గురించి తెలుసుకోవాలి. క్లెయిమ్ సెటిల్ సామర్థ్యంతో పాటు గ్రీవెన్స్ నిష్పత్తిని చూడాలి. తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా.. వినూత్న ఆలోచనతో.. బీమా పాలసీని అందజేయాలని సూచిస్తున్నాను. ఇలాంటి ఆలోచనలు చాలా తక్కువ మందికి వస్తుంటాయి.